ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

- 7 ఘాట్లు,8 భారీ క్రేన్‌లు ఏర్పాటు
- సాయంత్రం 3 గంటలకు రాంబోట్ల దేవాలయ విగ్రహంతో నిమజ్జనం ప్రారంభం
- ఘాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సృజన, హఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు నగరంలో వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను జిల్లా అధికారులు పూర్తి చేశారు. ఈ నెల 18న వినాయక చవితి నుంచి విశేష పూజలు అనంతరం 9 వరోజు ప్రతి ఏడాది నిమజ్జనం చేయడం ఆనవాయితీగా చేస్తున్నారు. ఈ ఏడాది కూడా నగరంలో దాదాపు 2 వేల విగ్రహాలు నిమజ్జనం జరుగుతాయని గణేష్ మహోత్సవ కేంద్ర సమితి నాయకులు తెలిపారు. నిమజ్జనం కోసం జిల్లా ఉన్నతాధికారులు అన్ని ఏర్పాట్లు అన్ని శాఖల అనుసందానంతో ప్రతి ఒక్కరు వారి బాధ్యతలు నిర్వహించేలా జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన అధికారులను ఆదేశించారు. నగరంలోని వినాయక ఘాట్ నందు నిమజ్జన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం ఏడు ఘాట్లలలో నిమజ్జనం నిర్వహించేలా ఏర్పాటు చేసి 8 భారీ క్రేన్‌లను అందుబాటులో పెట్టారు. ఐదు ఘాట్లు వినాయక ఘాట్‌లో 2 ఘాట్లు జోహారపురం రోడ్‌లో ఏర్పాటు చేసినట్టు ఉత్సవ సమితి నాయకులు తెలుపుతున్నారు. ఈ ఘాట్లకు నదుల పేర్లను నామకరణం చేశారు. ప్రధాన ఘాట్‌కు తుంగభద్ర అని పేరు పెట్టారు. ఈ ఏడాది నిమజ్జనం చంద్రాయన్ 3 విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు, శివాజీ పట్టాభిషేకం జరిగి 350 సంవత్సరాలు పూర్తి అయినందున ఈ ఉత్సవాలు అంకితం చేస్తున్నామని ప్రతి ఏడాది ఇలా ఉత్సవాలను ఒకరికి అంకితం చేస్తామని ఉత్సవ సమితి నాయకులు తెలిపారు.

రాంబోట్ల దేవాలయ విగ్రహానికి తొలినిమజ్జనం

నగరంలో ప్రతి ఏడాది నిమజ్జనం చేసే రోజు మొదటి పూజ నిమజ్జనం రాంబోట్ల దేవాలయం విగ్రహానికి నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా నేడు ఉదయం 9 గంటలకు రాంబోట్ల దేవాలయం విగ్రహానికి జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు, నగర మేయర్, ప్రముఖులు పూజలు నిర్వహిస్తున్నారు. అదే విగ్రహం సాయంత్రం 3 గంటలకు ఘాట్‌లో తొలినిమజ్జనంతో కార్యక్రమం ప్రారంభమవుతుంది.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, నాయకులు, అధికారులు

క్రమశిక్షణతో కార్యక్రమం

- గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఉపాధ్యక్షులు కగ్గోలు హరీష్‌బాబు

గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహకులకు పలు జాగ్రతలు తెలిపాం. ఘాట్లలో ఉత్సవ సమితి కార్యకర్తలు కూడా సహాయకులుగా ఉంటారు. కులమతాలకు అతీతంగా నిమజ్జనం జరుగుతుంది. అందరూ సంప్రదాయ బద్ధంగా, మద్యం సేవించకుండా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించకుండా ఉండాలని ప్రతి విగ్రహ నిర్వహకులకు తెలిపాం.

గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు : కలెక్టర్

గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా, తేజోవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపు నుండి అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. సోమవారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా వినాయక ఘాట్ వద్ద ఏర్పాట్లను కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ తర్వాత అంతే ప్రతిష్టాత్మకంగా కర్నూలు నగరంలో జరిగే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. టిబి డ్యామ్ ఇన్ ఫ్లో పెరగడం వల్ల టిబి డ్యామ్ నుండి నీటిని విడుదల చేయడంతో నీటి ప్రవాహం సమస్య కూడా లేదన్నారు. గణేష్ నిమజ్జనంలో భాగంగా పాఠశాలలకు సెలవు ప్రకటించాలని డిఇఒకు ఆదేశాలు జారీచేశామన్నారు. కర్నూలు నగరంలో జరిగే గణేష్ నిమజ్జనం కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి , ఆర్అండ్ బి ఎస్ఇ నాగరాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్యామల పాల్గొన్నారు.

కర్నూలును...

కరువు జిల్లాగా ప్రకటించాలి

- కల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా
- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

కర్నూలు జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కల్లూరు మండలానికి కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రైతు కౌలు రైతుల సంఘాల ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి ఎ. కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నానుద్దేశించి కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. కర్నూలు జిల్లాలో 25 మండలాలు ఉండగా అన్ని మండలాల్లో వర్షాభావ పరిస్థితి ఏర్పడిందన్నారు. సాగు అయిన పంటలకు అప్పులు చేసి వేల పెట్టుబడి పెట్టి పత్తి ,వేరుశనగ ,మిర్చి, మొక్కజొన్న ,ఆముదం, కంది మినుము, వంటి పంటలు సాగు చేశారన్నారు. సకాలంలో వర్షాలు లేక సగానికి సగం పంటలు దెబ్బ తిన్నయున్నారు. బోరుబావుల కింద ఉన్న ఆర కొర పంటలను కాపాడుకుందాం అంటే విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండడం లేదన్నారు . విద్యుత్ కోతలతో ఉన్న కొద్దిపాటి పంటలు దెబ్బతింటుంటే కడుపు మండి రైతులు ఎక్కడికి ఎక్కడ సబ్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగుతున్నారని తెలిపారు. రుతుపవనాలు ఆలస్యం కావడం తో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పటికీ ముందు చూపుతో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను రూపొందించి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, వ్యవసాయ శాఖ చోద్యం చూస్తుందని విమర్శించారు. రైతులకు, కౌలు రైతులకు రూ. రెండు లక్షల రుణాలు మాఫీ చేయాలని, రైతులకు కౌలు రైతులకు అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలన్నారు. రబీ పంటకు అవసరమైన విత్తనాలు రైతులకు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరికీ చౌక డిపోల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు ఉచితంగా అందించాలని కోరారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇక్కడ మన ప్రభుత్వానికి ఇవ్వడానికి చేతులు రావని విమర్శించారు. నష్టపోయిన రైతులు కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటను బట్టి ఎకరాకుండా రూ.40 వేల నుండి రూ.50 వేల వరకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కరువు కారణంగా వ్యవసాయ కూలీలకు వంద రోజులు అదనంగా పని కల్పించాలని డిమాండ్ చేశారు. కల్లూరు ఎమ్మార్వో రమేష్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మార్వో స్పందిస్తూ ఈ నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద అదనంగా పని దినాలు కల్పించే విధంగా కృషి చేస్తానని, అగ్రికల్చర్ లోన్లు మాఫీ కావడం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపుతామనిని హామీ ఇచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి మధు, రైతు సంఘం నాయకులు ఎం. హరిబాబు, షేక్షావలి ఎం.సుదర్శనం, రాజు,సుధాకర్, శంకర్,వీరన్న వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి పటిష్ట చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నేడు కర్నూలులో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ పేరడ్ మైదానంలో బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్‌పి సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆదోనిలో గణేష్ నిమజ్జనం చాలా ప్రశాంతంగా ముగిసిందన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ ఒక టీమ్ వర్క్‌గా పని చేశారన్నారు. అదే స్ఫూర్తితో కర్నూలులో గణేష్ నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ప్రతి సంవత్సరం గణేష్ విగ్రహాలు పెరుగుతూ వస్తున్నాయన్నారు. గట్టిగా పని చేయాలన్నారు. నిమజ్జనం ప్రాంతంలో పిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శోభా యాత్ర జరిగే రహదారులు, కూడళ్లు, నిమజ్జనం వేళ ఎలాంటి ఘటనలు లేకుండా నిఘా ఉంచాలన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కల్గకుండా చర్యలు చేపట్టాలన్నారు. విధుల పట్ల ఎక్కడా కూడా అలసత్వం ప్రదర్శించ కూడదన్నారు. నిమజ్జన ఘాట్ దగ్గర విధులు నిర్వహించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. 24 గంటలు కష్టపడితే గణేష్ నిమజ్జనం ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తవుతుందన్నారు. నిమజ్జనం పూర్తిగా ముగిసే వరకు విధులు కేటాయించిన స్థానాల్లోనే ఉండాలన్నారు. ఎక్కడైనా , ఏమైనా సమస్యలుంటే సత్వరమే స్పందించాలన్నారు. కర్నూలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధికి అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ టి. సర్కార్, సిసియస్ డిఎస్‌పి శ్రీనివాసులు ఇంచార్జ్ గా ఉంటారు. కర్నూలు రెండవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధి కి ఎస్సీ ఎస్టి సెల్ డిఎస్పీ యుగంధర్ బాబు ఇంచార్జ్ గా ఉంటారు. కర్నూలు మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధికి ఆదోని డిఎస్‌పి శివనారాయణ స్వామి ఇంచార్జ్ గా ఉంటారు. కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధి కి ఆళ్ళగడ్డ డిఎస్‌పి వెంకట్రామయ్య ఇంచార్జ్ గా ఉంటారు. రాజ్ విహార్ సెంటర్‌లో పులివెందుల డిఎస్‌పి వినోద్ కుమార్ ఇంచార్జ్‌గా ఉంటారు. గణేష్ నిమజ్జన వినాయక్ ఘాట్ దగ్గర ఎఆర్ అడిషనల్ ఎస్‌పి నాగబాబు, నంద్యాల అడిషనల్ ఎస్‌పి వెంకట్రాముడు, హోంగార్డు డిఎస్‌పి కృష్ణమోహన్ ఉంటారని ఎస్‌పి పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

కేంద్ర ప్రభుత్వ కుట్రలోనే జిపిఎస్

- పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని రద్దు చేయాలి
- పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి
- ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలోనే భాగంగానే రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తుందని ఫ్యాప్టో సంఘాల నేతలు రాష్ట్ర నాయకులు సురేష్ కుమార్ , హృదయ రాజు, ప్రకాష్ రావు లు పేర్కొన్నారు. వెంటనే పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని చేసి పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేయాలని డిమాండ్. సోమవారం ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సిపిఎస్ స్థానంలో తీసుకువచ్చిన జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ కలెక్టరేట్ ముట్టడించారు. కలెక్టరేట్ గేట్లను ఎక్కి ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. వెంటనే వారిని పోలీసులు నిలువరించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి ఎపి సిపిఎస్ఇఎ ఉద్యోగులు, అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి. ఫ్యాప్టో జిల్లా అధ్యక్షుడు గోకారి అధ్యక్షతన జరిగిన ముట్టడి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మన్ కె.ప్రకాష్‌రావు, ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. సురేష్ కుమార్,జి.హృదయ రాజు, ఎపిసిపిఎస్ఇఎ గౌరవ అధ్యక్షుడు లింగారెడ్డి జిల్లా ఫోర్టో చైర్మన్ ధనుంజయ రెడ్డిలు మాట్లాడారు. సిపిఎస్ ఒపిఎస్ ముగిసిన అధ్యాయాలు అని, కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం లేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం రాష్ట్రంలో కలసి వచ్చే అన్ని ఉద్యోగ సంఘాలను కలుపుకొని రాష్ట్ర ఫ్యాప్టో ముందుకు వెళుతుందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమం కోరే సంఘాలూ అన్ని ఈ ఉద్యమం లో కలసి రావచ్చు అని అన్నారు. ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ లేకుండా ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తో జిపిఎస్ తేవడం దారుణమన్నారు. ప్రభుత్వాలకు ఉద్యోగ , ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన ఒక వారంలోపే సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు ఉపాధ్యాయులతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి నాలుగు న్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ ను అమలు చేయకుండా దాన్ని స్థానంలో జిపిఎస్ తేవడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. గ్యారెంటీ లేని జిపిఎస్‌ను తెస్తూ మంత్రిమండలి ఆమోదాన్ని తెలిపి త్వరలో శాసనసభలో బిల్లు పెడతామనడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సిపిఎస్ జిపిఎస్ రెండు విధానాలను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిటి ఎఫ్ 257 రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ , ఆప్తా రాష్ట్ర కార్యదర్శి మధుసూధన్ రెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.చంద్రశేఖర్ , యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. జయరాజు , ఎల్లప్ప జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్ జిల్లా నాయకులు హేమంత్ కుమార్, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి టికె.జనార్ధన్ , ఎపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.నాగరాజు, ఎం రంగన్న , ఎపిటిఎఫ్ 1938 జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. ఇస్మాయిల్ ,మరియానందం ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శులు వై నారాయణ బిటిఎ నుండి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.భాస్కర్, సుధాకర్, ఆప్తా నుండి సేవా నాయక్, మధుసూదన్ రెడ్డి , ఎపిసిపిఎస్ఇఅ నుండి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముట్టడిలో మాట్లాడుతున్న సురేష్ కుమార్

ఎల్లప్ప సంతాపసభలో మాట్లాడుతున్న ప్రభాకర్

ఎల్లప్ప ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆటో యూనియన్ సీనియర్ నాయకులు న్యూ సిటీ ఉపాధ్యక్షులు అయిన బి.ఎల్లప్ప ఆశయాలను కొనసాగించాలని సిఐటియు న్యూ సిటీ అధ్యక్షులు నరసింహులు ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్, ఆటో యూనియన్ న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి.రాధాకృష్ణ ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ న్యూ సిటీ ఉపాధ్యక్షులు బి. ఎల్లప్ప సంస్మరణ సభ సోమవారం కార్మిక కర్షక భవన్‌లో ఆటో యూనియన్ అధ్యక్షులు వలి అధ్యక్షతననిర్వహించారు. సిఐటియు న్యూ సిటీ అధ్యక్షులు నరసింహులు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, ఆటో యూనియన్ న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి.రాధాకృష్ణలు మాట్లాడారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఫైనాన్స్ అధిక వడ్డీ సమస్యలు, ఆటో స్టాండ్ల సమస్యలు పరిష్కారానికి అనేక పోరాటాల్లో ఎల్లప్ప పాల్గొన్నారన్నారు. . వాటి సాధనకై ఎల్లప్ప ఆశయాల నెరవేర్చడానికి ఆటో డ్రైవర్లు పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ వర్ధంతి సభలో ఆటో యూనియన్ న్యూ సిటీ నాయకులు మాలిక్ బాషా, మురళి, కరుణ, మళ్లీ, షంషీర్, నబి, బిటిఆర్. నగర్ మాలిక్, ఆటో యూనియన్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, సిఐటియు నాయకులు జమ్మన్న, మధు ,జానీ, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు సర్దార్ ,మున్నా, సద్దాం. చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు లక్ష్మయ్య, అడ్డాల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం కల్లూరు చెన్నమ్మ సర్కిల్ లో ఫ్లెక్సీ పై సంతకాల సేకరణ టిడిపి నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కల్లూరు సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ ఎన్‌వి రామకృష్ణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎ.వెంకటస్వామి, తెలుగు యువత నాయకులు గంగాధర్ గౌడ్ పవన్ కుమార్, అలిపిర పోల్‌రెడ్డి,లక్ష్మిరెడ్డి రవి ప్రకాష్ రెడ్డి, వెంకటేష్ బాబు శేఖర్ చౌదరి, క్రిస్టఫర్,సులేమాన్,చిన్న శేషన్న, ఎల్లప్ప రాజేశ్వరరావు గౌడ్ రాజు పాల్గొన్నారు.

అంగన్వాడీల పట్ల కక్ష సాధింపు తగదు

సిఐటియు , ఎఐటియుసి నేతలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అంగన్వాడి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. నిర్మల, ఎఐటియుసి జిల్లా నాయకులు మనోహర్ మాణిక్యం పేర్కొన్నారు. అంగన్వాడీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో విజయవాడలో భాగంగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు , ఎఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి పి.నిర్మల, మనోహర్ మాణిక్యం మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లు అతి తక్కువ గౌరవ వేతనంతో వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. నిరంతరం నిత్యవసర సరుకుల ధరలు డీజిల్,పెట్రోల్, గ్యాస్ ధరలు, ఆర్‌టిసి, రైల్వే ఛార్జీలు ధరలు పెంచుతూ వేతనాలు మాత్రం పెరగక అంగన్వాడి వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లు ఆందోళన చెంతుదున్నారన్నారు. ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక చేతి నుండి డబ్బులు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో అనేక యాప్‌లలో వివరాల నమోదు పేరుతో వేధిస్తున్నారన్నారు. వేతనాలు పెంచడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు సాయి బాబా ఆర్పీల సంఘం జిల్లా నాయకురాలు ఉమా ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, ఇరు అంగన్వాడి యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న పి.నిర్మల

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని 27న కలెక్టరేట్ ముందు ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పెంచిన విద్యుత్‌ఛార్జీలను తగ్గించాలని ఈనెల 27న కర్నూలు కలెక్టరేట్ ముందు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో వామపక్ష పార్టీల నాయకులు సమావేశం సిపిఐ సీనియర్ నాయకులు కె .జగన్నాథం అధ్యక్షతన నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సిపిఎం జిల్లా నాయకులు టి.రాముడు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ జనశక్తి ఎస్‌య సిఐ నాయకులు నాగన్న, సుంకన్న ,వెంకట రాముడు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం సర్‌ఛార్జీలు, సర్దుబాటు ,సర్వీస్ చార్జీల పేరుతో ప్రజలపై నాలుగున్నరేళ్లలో పదుల సంఖ్యలో ఛార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందని విమర్శించారు. ఎసీ,ఎస్‌టిలకు 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ అని ,వత్తిదారులకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి మోసం చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రజలందరూ తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. వామపక్ష పార్టీలుగా కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రైతులకు ఇస్తున్నటువంటి ఉచిత విద్యుత్తును యధావిధిగా కొనసాగించాలని, బోరు బావులకు మీటర్లు బిగించే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ జనశక్తి ఎస్‌యసిఐ నాయకులు పాల్గొన్నారు.

దళితుల రక్షణలో పాలకులు విఫలం

ప్రజాశక్తి-గూడూరు : దళితులకు రక్షణ కల్పించడంలో, ఉపాధి పనులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి ఆనంద్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు విమర్శించారు. దళిత పరిరక్షణ జీపుజాతా సోమవారం గూడూరుకు చేసింది. నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ సాంఘిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. వాటిని రూపం మాపేందుకు అవసరమైన ఆర్థిక ప్రగతిని దళితులకు అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. దళితులకు వచ్చే సంక్షేమ పథకాలను సైతం వారికి సంపూర్ణంగా దూరం చేస్తున్నారన్నారు. జిల్లాలో పలు గ్రామాల్లో దళితులపై వివక్షకు గురి చేస్తూ దాడులు హత్యలు చేస్తున్నారని,ఈ దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటానికి దళితులంతా ఏకం కావాలన్నారు. కోడుమూరులో జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు చేశారని, దాదాపు 80 శాతం మంది ప్రజలు వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్నారన్నారు. పనులు లేక వలసలు వెళ్తున్నారన్నారు. 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలని, రోజుకు రూ.600 ఇవ్వాలన్నారు. సిఐటియు మండల కార్యదర్శి జె. మోహన్ కెవిపిఎస్ జిల్లా నాయకులు విజయమ్మ, మండల కార్యదర్శి జిపి వీరన్న, హమాలీ కార్మిక సంఘం నాయకులు మద్దు, మద్దిలేటి రామాంజనేయులు , డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో మాట్లాడుతున్న ఎండి.ఆనంద్‌బాబు తదితరులు

స్పందన సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జగనన్నకు చెబుదాం, స్పందన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జగనన్నకు చెబుదాం–స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యలను నాణ్యతతో పరిష్కరిస్తూ, పరిష్కారానికి సంబంధించి అర్జీ దారునికి పంపించే ఎండార్స్‌మెంట్ స్పష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ కె.మధుసూదన్ రావు, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగప్రసన్న లక్ష్మి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పరిశీలించి న్యాయం చేస్తాం : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి , పరిష్కరించాలని జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన సోమవారం స్పందన కార్యక్రమం వినతులను స్వీకరించారు. ఫిర్యాదు దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందనకు మొత్తం 92 ఫిర్యాదులు వచ్చాయి. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్‌పి హామీ ఇచ్చారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి.సర్కార్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

సిసి రోడ్లు, కాలువలు నిర్మించాలి : ఆవాజ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరం లోని జోహా రా పురం దగ్గర ఉన్న బీడీ వర్కర్స్ హౌసింగ్ కాలనీలో సిసి రోడ్లు కాలువలు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని ఆవాజ్ కమిటీ డిమాండ్ చేసింది. నగర పాలక సంస్థ కమిషనర్ ఎ.భార్గవ తేజకు అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో షేక్ మొహమ్మద్ షరీఫ్, షేక్ అబ్దుల్ మహమూద్‌బాష నాయకత్వంలో వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన మైనార్టీ ప్రజలు మాస్ ఏరియా అయిన బీడీ వర్కర్స్ కాలనీలో జీవిస్తూ ఉన్నారన్నారు. అటువంటి పేద కాలనీ అయిన బీడీ వర్కర్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విన్న వించారు. అక్కడి ప్రజలకు అవసరమైన సిసి రోడ్లు కాలువలు మంచినీటి కోసం నిర్మించాలని డిమాండ్ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ తప్పకుండా మీ కాలనీలో మౌలిక వసతులు సిసి రోడ్లు కాలువలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. షేక్. మొహమ్మద్ హనీఫ్, మహమ్మద్ రియాజ్‌బాషా, మహమ్మద్ హసన్ అహ్మద్, అబ్దుల్ సలాం, అద్నాన్ సమీ పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆవాజ్ నాయకులు

స్వచ్ఛ మంత్రాలయంలో భాగస్వామ్యంపై హర్షం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి కొలువైన మంత్రాలయాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో భక్తులు భాగస్వామ్యం కావడంపై పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని మాజీ మంత్రి అరవింద్ లింబావళి, సుబ్బనరసింహ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది స్వచ్ఛందంగా బెంగళూరు నుంచి వచ్చి శ్రీమఠం ఆవరణతో పాటు ఇతర వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని పీఠాధిపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, అప్పుడే దోమల బెడద ఉండదని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని సూచించారు. అనంతరం వాలంటీర్లకు శుభ్రం చేసేందుకు గంపలు, ఇతర సామగ్రి అందజేశారు. శ్రీమఠం మేనేజర్ వెంకటేష్ జోషి, ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతి ఆచార్ పాల్గొన్నారు.

వీధులను శుభ్రం చేస్తున్న పీఠాధిపతులు

ఆర్‌డిటి కాలనీకి విద్యుత్ ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - కౌతాళం

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మండలంలోని ఎరిగేరి గ్రామంలో ఆర్‌డిటి కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి, చర్చిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ని తొలగించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ ఎఇ నరసన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య మాట్లాడారు. ఆర్‌డిటి ఆర్థిక సహాయంతో 100 మంది దళితులకు ఇళ్లు కట్టించి ఇచ్చినట్లు తెలిపారు. అందులో అందరూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఈ కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని అధికారులను కోరగా... 'దానికయ్యే ఖర్చు మీరు భరిస్తే, మీకు మేము కరెంటు ఇస్తామ'ని అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగనన్న కాలనీలో జనజీవనం లేకపోయినా అడవుల్లో రూ.లక్షలు ఖర్చు పెట్టి విద్యుత్ ఇస్తున్నారని తెలిపారు. ఆర్‌డిటి కాలనీకి విద్యుత్ ఇవ్వకపోతే జనం రోడ్డెక్కాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. చర్చిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను రెండు, మూడు రోజుల్లో షిఫ్ట్ చేస్తానని ఎఇ హామీఇచ్చారు. సిపిఎం మండల కన్వీనర్ మేలిగేరి ఈరన్న, నాయకులు వీరేష్, ఉల్లిగయ్య, రామలింగ, గౌరేష్, శంకర్, వన్నూరు, వీరేష్ పాల్గొన్నారు.

'ఇంటిగ్రేటెడ్'లో సమస్యలు పరిష్కరించాలి

- తహశీల్దార్‌కు ఎస్‌ఎఫ్‌ఐ వినతి

ప్రజాశక్తి - నందవరం

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలను పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప కోరారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ నిత్యానంద రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు 200 మందికి పైగా ఉన్నారని తెలిపారు. అంతమంది విద్యార్థులకు హాస్టల్‌లో స్నానం చేసేందుకు స్నానపు గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ హాస్టల్ నాడు-నేడుకు ఎంపికై సంవత్సరం అవుతున్నా హాస్టల్ వార్డెన్ కాని, అధికారులు కాని చొరవ తీసుకొని పనులు ప్రారంభించకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. హాస్టల్‌కు ప్రహరీ లేకపోవడం వల్ల రాత్రివేళ బహిర్భూమికి వెళ్లిన విద్యార్థులను విషపురుగులు కాటు వేశాయన్నారు. విద్యార్థులు హాస్టల్‌ను వదిలి స్వగ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులతో కలిసి వలస వెళ్తున్నారని తెలిపారు. అధికారులు చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకులు రత్నం, రాజేష్, అద్భుత్ కుమార్ పాల్గొన్నారు.

ఈరన్న స్వామి హుండీ ఆదాయం రూ.24.41 లక్షలు

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి హుండీ ఆదాయం రూ.24,41,901 వచ్చిందని దేవాలయ సహాయ కమిషనర్ వాణి తెలిపారు. సోమవారం స్వామివారి హుండీని లెక్కించారు. నగదుతో పాటు ఒక గ్రాము 220 మిల్లీగ్రాముల బంగారం, 5 కిలోల 200 గ్రాముల వెండిని భక్తులు సమర్పించుకున్నట్లు ఆమె తెలిపారు. పాలకమండలి ఛైర్మన్ నాగరాజు గౌడ్, పాలకమండలి సభ్యులు, గ్రేడ్ వన్ అధికారి రాంప్రసాద్, పర్యవేక్షకులు రామ్మోహన్, వెంకటేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

- కరువు మండలంగా ప్రకటించాలి
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుసంఘం, వ్యకాల ధర్నా

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోనిని కరువు మండలంగా ప్రకటించి, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేల నష్టపరిహారం ఇవ్వాలని, రైతులు కూలీలకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, వ్యకాస ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎందుట ధర్నా చేపట్టారు. రైతుసంఘం మండల అధ్యక్షులు కె.శేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న మాట్లాడారు. ఈఏడాది జూన్, ఆగస్టులో సరైన వర్షాల్లేక మిరప, పత్తి, వేరుశనగ, ఆముదం, జొన్నలు, సజ్జలు, చోళకాయలు, టమోటా పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. ఎకరాకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్‌లో వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు పనుల్లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఉపాధి హామీ పనులు 100 రోజులు అదనంగా పెంచాలని, రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరువు సహాయక చర్యల్లో భాగంగా బియ్యం, కందిపప్పు, మంచి నూనె, గోధుమలు, ఇతర 14 రకాల నిత్యావసర వస్తువులు చౌక దుకాణాల ద్వారా ఉచితంగా అందించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ వెంకటలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. రైతుసంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, సిఐటియు మండల కార్యదర్శి బి.వీరారెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి బి.తిక్కప్ప, డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి చిరంజీవి, రైతుసంఘం మండల నాయకులు బాష, హనుమంతు రెడ్డి, మధిర చిన్న తిక్కన్న, కౌలు రైతు సంఘం నాయకులు దస్తగిరి బాష పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలాన్ని కరువుగా ప్రకటించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.డి.అంజిబాబు డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం నాయకులు జయరాజు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. రైతుసంఘం నాయకులు వీరేష్, సిఐటియు నాయకులు ప్రాణేష్, రైతు సంఘం నాయకులు రాజేష్ పాల్గొన్నారు. **దేవనకొండ**ను కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, రైతు సంఘం మండల సీనియర్ నాయకులు శ్రీరాములు డిమాండ్ చేశారు. రైతు, వ్యకాస జిల్లా కమిటీల పిలుపుమేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షత వహించారు. రైతుసంఘం, వ్యకాస నాయకులు యూసుఫ్ బాష, పాండు, సుంకన్న, శ్రీనివాసులు, వీరన్న, రాయుడు, గురు రాజా, రసూల్, అనిల్, వెంకట రత్నం, కాశీం పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** తాలూకాలోని అన్ని మండలాలను కరువుగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సి.హనుమంతు, ప్రజాసంఘాల నాయకులు రామాంజనేయులు, గోవిందు డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తహశీల్దార్ కె.ఆంజనేయులు, వ్యవసాయ అభివృద్ధి అధికారి మహేశ్వర రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు, రైతులు నరసన్న, సామ్యేల్, పరశురాముడు, దస్తగిరి, కృష్ణ, మాదన్న, సుభాన్, డివైఎఫ్ఐ నాయకులు సురేష్, చేనేత సంఘం నాయకులు కృష్ణ, లక్ష్మన్న పాల్గొన్నారు. **ఆలూరు**ను కరువు మండలంగా ప్రకటించాలని, ఖరీఫ్‌లో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తహశీల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు, మండల కార్యదర్శి యు.ఈరన్న మాట్లాడారు. ఈ-క్రాప్ నమోదులో సర్వర్ ప్రాబ్లం, నెట్‌వర్క్ ప్రాబ్లం, యాప్ డౌన్‌లోడ్ కాకపోవడం వంటి కారణాలతో పంటలను సక్రమంగా చేయడంలో కాలయాపన జరుగుతోందని విమర్శించారు. రైతులకు, కౌలు రైతులకు రూ.2 లక్షల రుణాలు మాఫీ చేయాలని, రబీ పంటకు అవసరమైన విత్తనాలు రైతులకు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల నాయకులు తిమ్మప్ప, నాగరాజు, రైతుసంఘం నాయకులు పరమేష్ గౌడ్, అల్లప్ప, వీరేష్, గాదిలింగ పాల్గొన్నారు.

ఆదోనిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మంత్రాలయంలో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఎమ్మిగూరులో వినతిపత్రం అందిస్తున్న నాయకులు, రైతులు

దేవనకొండలో మాట్లాడుతున్న వీర శేఖర్

ఆలూరులో వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

- కమిషనర్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి బి.రాముడు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాగరాజు, సాల్మన్, ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. సోమవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిరసన చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని, వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని, హామీని విస్మరించడం శోచనీయమని తెలిపారు. కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, పింఛను సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు బి.రాజు, పకీరప్ప, రంగస్వామి, ఈరన్న, ఆనంద్, శాంతి రాజు, వెంకట రాముడు, జయన్న, లక్ష్మన్న, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ఆకతాయి విద్యార్థి వికృత చేష్టలు

- పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఆకతాయి విద్యార్థి వికృత చేష్టలకు పాల్పడ్డాడు. విద్యార్థులు, బస్సు కండక్టర్ కలిసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి... సోమవారం తిమ్మాపురం గ్రామానికి చెందిన విద్యార్థి గోపాల్ ఆర్‌టిసి బస్సులో గొడవ సృష్టించి డ్రైవర్, కండక్టర్, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశాడు. డ్రైవర్, కండక్టర్, విద్యార్థులు కలిసి గ్రామీణ స్టేషన్‌లో గోపాల్‌తో పాటు వచ్చిన విద్యార్థులపై ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన బోయ కృష్ణ, మంజునాథ అనేవారు గోపాల్‌ను రెచ్చగొట్టి ఇలాంటి వికృత చేష్టలు చేయడానికి కారణవుతు న్నారని పలువురు పేర్కొంటున్నారు. గతంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై దాడి చేసి గుండెకు దగ్గరలో కత్తితో పొడిచినందుకు గ్రామ పెద్దలు గ్రామీణ పోలీసు స్టేషన్‌లో పంచాయితీ చేసి బుద్ధి చెప్పారు. అలాగే గ్రామానికి చెందిన భీమేష్‌తో గొడవ పెట్టుకోవడంతో బైండోవర్ కేసు నమోదు చేశారు.

అంగన్వాడీలపై ప్రభుత్వ దమనకాండ వీడాలి

- ఇచ్చిన హామీని నెరవేర్చమంటే నిర్బంధాలా..?
- సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అంగన్వాడీలపై ప్రభుత్వ దమనకాండను వీడాలని, హామీని నెరవేర్చమంటే నిర్బంధాలకు పూనుకుంటోందని, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని నాయకులు హెచ్చరించారు. సోమవారం అక్రమ అరెస్టులను నిరసిస్తూ పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, జిల్లా నాయకులు సి.గోవిందు, డివిజన్ కార్యదర్శి బి.రాముడు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టార్ కార్యదర్శి గోవర్ధనమ్మ మాట్లాడారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తానని హామీ ఇచ్చి హామీని నెరవేర్చలేదన్నారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పట్టణ కార్యదర్శి ఎస్.నాగలక్ష్మి, నాయకులు గ్రేష్మ, భాను, చిట్టెమ్మ, షమీనా, సునీత, విజయలక్ష్మి, యుఎం.నాగలక్ష్మి, నిర్మల, లతారాణి, జినత్ భాను, సుమిత్ర, సునీత, గౌసియా పాల్గొన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. భవిష్యత్తులో అధికారంలో వచ్చిన వెంటనే తమ నాయకులు చంద్రబాబు నాయుడుతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. **దేవనకొండ** తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జ్యోతి, వ్యకాస నాయకులు యూసుఫ్, సిఐటియు మండల అధ్యక్షులు పాండు, అంగన్వాడీ వర్కర్స్ ఎర్రమ్మ, మమత, జానకి, వెంకటలక్ష్మి, సరస్వతి, ఉరుకుందమ్మ, లక్ష్మీ నరసమ్మ, సుజాత, వనిత, సరోజా పాల్గొన్నారు. **కోసిగి**లో సిఐటియు మండల నాయకులు రాముడు, శాంతరాజు, హెప్సిభా రాణి, లూసమ్మలు మాట్లాడారు. అంగన్వాడీ, కార్యకర్తలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 'చలో విజయవాడ'కు వెళ్తున్న అంగన్వాడీలను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని తెలిపారు. **ఆదోని** సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా అంగన్వాడీలు నినాదాలు చేసి పరిపాలన అధికారి గోవింద్ సింగ్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న, పద్మ, గోపాల్, మహానంది రెడ్డి, తిప్పన, నాయకులు కృష్ణమూర్తి, అంగన్వాడీ నాయకులు లలిత కుమారి, మాలమ్మ ఉన్నారు.

ఎమ్మిగనూరులో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గుంతకల్ పోలీసుల అదుపులో ఉన్న అంగన్వాడీలు

సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించిన అంగన్వాడీలు

జిడిపి ముంపు భూములకు నష్టపరిహారం చెల్లించాలి

- రాయలసీమ విద్యావంతుల వేదిక

ప్రజాశక్తి - గోనెగండ్ల

గాజులదిన్నె ప్రాజెక్టు ఆనకట్ట ఎత్తు పెంపు వల్ల ముంపునకు గురవుతున్న మండలంలోని రైతులకు ఎకరాకు రూ.30 లక్షల చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఐరన్‌బండ గ్రామంలో ముంపునకు గురవుతున్న పొలాల ప్రజలతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గాజులదిన్నె ప్రాజెక్టు ఆనకట్ట ఎత్తు మీటర్ మేరకు పెంచి నీటి నిల్వ సామర్థ్యాన్ని 4.5 టిఎంసిల నుంచి 5.5 టిఎంసిలకు పెంచడంతో మండలంలోని ఐరన్‌బండ ఎన్నేకండ్ల, నెరుడుప్పల, గంజిహళ్లి, అయ్యకొండ గ్రామాలతోపాటు దేవనకొండ మండలం తెర్నేకల్, లక్కం దిన్నె బి.సెంటర్ పొలాలు ముంపునకు గురయ్యి రైతులు నష్టపోతారని తెలిపారు. ప్రభుత్వం ఎకరాకు రూ.30 లక్షల నష్టపరహారం చెల్లించాలని, లేదా భూమికి భూమి కేటాయించాలని కోరారు. మండలంలోని బైలుప్పల, బి.అగ్రహారం గ్రామాలకు తాగునీటితో పాటు మెట్ట పొలాలకు సాగునీరు అందజేయాలని తెలిపారు. ముంపు రైతులు గొల్ల కౌలుట్ల, జాన్ సుందరం, షరీన్ బాబు, హుస్సేన్ సాహెబ్, గిడ్డయ్య, రాజారత్నం, గొల్ల చంద్ర, గోవిందు, విజయ్, మాదన్న పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రైతులు

రాఘవేంద్రస్వామిని దర్శించుకుంటున్న లారెన్స్

రాఘవేంద్రుని సన్నిధిలో ప్రముఖులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం సూపరింటెండెంట్ పురాణిక్ రాఘవేంద్ర, ఆధ్యాత్మిక అభివృద్ధి కార్యాలయ సిబ్బంది బిందు మాధవాచార్, తహశీల్దార్ చంద్రశేఖర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఆయనకు సిబ్బందితో తగిన భద్రత కల్పించారు.

రాఘవేంద్రుని దర్శించుకున్న లారెన్స్

శ్రీరాఘవేంద్రస్వామిని ప్రముఖ సినీ నటుడు, డ్యాన్స్ మాస్టర్ రాఘవ లారెన్స్ దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం ఆధ్యాత్మిక అభివృద్ధి కార్యాలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఆయన రాకను గమనించిన భక్తులు, స్థానికులు ఆయనతో ఫొటో దిగేందుకు పోటీ పడ్డారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని కుందనగుర్తి గ్రామంలో బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ బీమా అందజేశారు. మృతి చెందిన మంగళగిరి రామన్న కుటుంబ సభ్యులకు సోమవారం పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు, వాలంటీరు అనురాధ చేతుల మీదుగా దహన సంస్కారాల ఖర్చులకు రూ.10 వేలను అందజేశామని అధికారులు తెలిపారు.

బాబు కోసం ఆందోళనలు కనిపించవా..?

- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మచ్చ లేని నాయకులు చంద్రబాబు కోసం రాష్ట్రంలో జరుగుతున్న ఆందోళనలు ప్రభుత్వానికి కనిపించడం లేదా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం రాఘవేంద్ర సర్కిల్‌లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 14వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబుపై వైసిపి ఎన్ని కుట్రలు చేసినా టిడిపి నాయకులు, కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు, అరెస్టును ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటికొస్తారని తెలిపారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, రాఘవేంద్ర సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేస్తూ సంఘీభావం తెలిపారు. మాధవరం కృష్ణమోహన్ రెడ్డి, చిలకలడోన హనుమంతు, సూగూరు భాస్కర్ రెడ్డి, చెట్నపల్లి లక్ష్మయ్య, రవి, నరసింహులు, వీరేష్, హనుమంతు, భీమన్న, లక్ష్మారి నరసింహులు, రామయ్య, ఉసేని, హనుమంతు, బంగారయ్య, నాగేంద్ర, రామాంజినేయులు, బొజ్జప్ప, రమేష్, ఉరుకుంద, ధర్మరాజు, వీరేష్, అయ్యన్న, వగరూరు పవన్ కుమార్ రెడ్డి, కేశన్న, ఏసన్న, మహదేవ్, రాఘప్ప, హిదాయత్, సాధిక్, రియాజ్, రమేష్, ఏలియా, చిన్న, దస్తగిరి, మాధవరం భీమేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు సాయి కుమార్ రెడ్డి, ఉమాకాంత్ రెడ్డి, నర్సరెడ్డి, పద్మరాజు, రాజశేఖర్ రెడ్డి, సూగూరు సుజ్ఞానం, ఇశ్రాయేలు, రవి, నాగరాజు, వీరేష్‌కు నియోజకవర్గ పరిశీలకులు శివబాల నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. నాయకులు అశోక్ రెడ్డి, విజయ రామిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు మారెప్ప, ఏబు, శివ, వగరూరు అబ్దుల్, బెళగల్ ప్రభాకర్ రెడ్డి, ఉసేని, తిరుమలేష్, రాజు, ఐ టిడిపి సల్మాన్ రాజు, నీలకంఠ, చిదానంద, కృష్ణ, నాగేష్, లింగప్ప మద్దతు తెలిపారు.

కర్ణాటకలోని మాన్విలో నిరసనలు

టిటిడి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కర్ణాటక రాష్ట్రం మాన్విలో జరిగిన నిరసనకు తిక్కారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు ప్రతి పక్ష పార్టీలైన జెడిఎస్ నాయకులు కూడా చంద్రబాబు అక్రమ అరెస్టుపై మాట్లాడారు. నిరాధారమైన ఆరోపణలతో అరెస్టు చేయడం సాక్ష్యాధారాలు లేకుండా జైలులో ఉంచడం బాధాకరమన్నారు. ఈ విషయంలో గవర్నర్ కలుగజేసుకోవాలని కోరారు. టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ, మాన్వి ఎమ్మెల్యే అంపయ్య నాయక్, మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్ప నాయక్ పాల్గొన్నారు. **ఆలూరు**లో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. టిడిపి రెడ్డి సంఘం నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, ఆస్పరి మండల కన్వీనర్ పరమా రెడ్డి, తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి సులోచన రెడ్డి, టిడిపి యువ నాయకులు రఘు ప్రసాద్ రెడ్డి, పచ్చరపల్లి పాటిల్ ప్రహ్లాద్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మురళీ రెడ్డి, రఘు రామిరెడ్డి, హరి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తిమ్మాపురం నాగిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పులకేసి రెడ్డి, దేవి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నర్సారెడ్డి, వెంకట రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఆలూరు కోర్టు ముందు టిడిపి న్యాయవాదులు నిరాహార దీక్ష చేపట్టారు. న్యాయవాదులకు టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి, సీనియర్ నాయకులు దేవేంద్రప్ప పూలమాల వేసి సంఘీభావం తెలిపారు. ఆలూరు న్యాయవాదులు వాయుజీవోత్తమరావు, వలీ, ప్రవీణ్ కుమార్, విజయ్ భాస్కర్, వీరేష్, రంగప్ప, రవి, టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి భీమలింగప్ప చౌదరి, కటారికొండ శ్రీనివాసులు, వెంకటరామప్ప, మాఘం ఉమాపతి, గుర్రం అనిల్, గడ్డం నాగరాజు, అరికేర మల్లేష్, మల్లప్ప పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో ఏర్పాటు చేసిన దీక్షలు 13వ రోజుకు చేరాయి. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు దయాసాగర్, రాందాస్ గౌడ్, రంగస్వామి గౌడ్, మధుబాబు, తురేగల్ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. **ఆదోని**లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో మెడకు ఉరితాడు బిగించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడారు. ఆదోని యాదవ సంఘం నాయకులు నాగరాజ్, వీరేష్, హనుమేష్, ముని, బసవరాజు, పెద్ద నరసింహులు, గోవర్ధన్, అర్జున, ఉరుకుందప్ప, ఇంద్రనగర్ బాబులు సంఘీభావంగా రిలే నిరాహార దీక్షల్లో కూర్చున్నారు. టిడిపి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, రంగస్వామి నాయుడు, సాకరి మారుతి రావు, రామస్వామి, శ్రీనివాసచారి, తిమ్మప్ప, జెబి.రంగన్న, వీరేష్, ప్రతాప్ రెడ్డి, బుద్ధారెడ్డి, శివప్ప, షాదుల్లా, అల్తాఫ్, రంగన్న, గోపాల్, జగదీష్, మల్లికార్జున, రంగన్న, గోవిందప్ప, శంకర్, బసవరాజు, సున్నంభట్టి లక్ష్మన్న, మాబాష, వల్లమన్న, కృష్ణారెడ్డి, సాయిబాబు, శ్రీనివాస్ ఆచారి, బసవ, వీరేష్, దుబ్బరాజు, చాగి మల్లికార్జున్‌రెడ్డి, శివప్ప ఉన్నారు.

మంత్రాలయం : మాన్విలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

ఆదోనిలో మెడకు ఉరితాడుతో నిరసన తెలుపుతున్న నాయకులు

ఆలూరులో మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

రాజకీయంగా ఎదుర్కోలేక దాడులు

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

రాజకీయంగా ఎదుర్కోలేక టిడిపి నాయకులపై దాడులకు పాల్పడ్డారని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ విమర్శించారు. మండలంలోని అలసంద గుత్తి గ్రామంలో వైసిపి నాయకులు జరిపిన దాడుల్లో గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందిన క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాల్లో రాజకీయంగా ఎదుర్కోలేక టిడిపి నాయకులపై వైసిపి నాయకులు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. రాముడు, రామాంజిని, కేశప్ప, వీరేష్, నాగార్జున, రాజేశ్వరి, పెద్దవీర, నాగరాజ్, చిన్న సోమన్న, నాగార్జునపై వైసిపి నాయకులు రాళ్లతో దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి దాడులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు బెదిరేది లేదని పేర్కొన్నారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, మురళీ, గిరిధర్, భారత్, వీరేష్ ఉన్నారు.

పరామర్శిస్తున్న కృష్ణమ్మ

ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఎపి విద్యుత్ మీటర్ రీడర్స్

ప్రజాశక్తి-హాలహర్వి

రాష్ట్రంలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి విద్యుత్ మీటర్ రీడర్స్ జిల్లా ఉపాధ్యక్షులు వేదవ్యాస ముని కోరారు. సోమవారం హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వస్తే మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో హామీఇచ్చారని తెలిపారు. హామీ ఇచ్చి నాలుగేళ్లయిన మీటర్ రీడర్స్‌కు న్యాయం చేయకపోగా కక్ష సాధింపు చర్యలు ఎక్కువవుతున్నాయని చెప్పారు. తమ సమస్యలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. డివిజన్ కార్యదర్శి సద్దాం హుసేన్, మీటర్ రీడర్స్ పొన్నూరు సాబ్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న మీటర్ రీడర్స్

మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర

ప్రజాశక్తి- దేవనకొండ

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం డివైఎఫ్ఐ మండల నాయకులు రాయుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో యువతకు అనేక హామీలు ఇచ్చారని తెలిపారు. ప్రతేడాది మెగా డీఎస్సీ ఇస్తానని, ప్రతేడాది పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా 6 వేల పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని హామీఇచ్చారని తెలిపారు. గ్రూప్-1, గ్రూప్-2 పోస్టులకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు జారీ చేస్తామని హామీఇచ్చారని చెప్పారు. హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం డివైఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా రాయుడు, మండల కార్యదర్శిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా మహేంద్ర, వీరన్న, సహాయ కార్యదర్శులుగా చిన్న వీరేంద్ర, అనిల్, నాగేంద్ర, జాషువా, కమిటీ సభ్యులుగా గురురాజా, రసూల్, సుభాన్, రంగస్వామి, చెన్నకేశవ, నాగరాజ్, జయరాముడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రజాసంఘాల నాయకులు సూరి, యూసుఫ్ బాష, పాండు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 2ND ADDL. DIST. JUDGE: KURNOOL AT ADONI
M.V.O.P.No. 61/2022

Between:
Kurualli Manjamma and another. ...Petitioners
V/S
1.Khasim Sab Mullah (Owner)
2.Boya Ramesh @ Krishna (Driver)
3.Cholamandalm Insurance Com.Ltd.
...Respondents

NOTICE TO RESPONDENT No. 1 and 2

1.Khasim Sab Mullah S/o M.Mahaboob Sab, H.No.6-113, Kowthalam village and Mandal
2.Boya Ramesh @ Krishna (Driver) S/o Late Pampanna, Kowthalam village and Mandal

Take notice that the above M.V.O.P.NO.61/2022 Posted to 02-11-2023 for we are appearance we are hereby informed to appear before the above said court in person or through advocate failing which you will be set ex party and the M.V.O.P 61/2022 will be decided in your absence.

(By order of the court)
B.NETTEKANTAIAH,
L.SAI KEERTANA,
ADVOCATE,
ADONI.
CELL: 9440342305

ప్రజాశక్తి
మంగళవారం 26 సెప్టెంబర్ 2023
5
నంద్యాల

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్నకు చెబుదాం-స్పందన విజ్ఞప్తులపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందేస్థాయిలో గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేకి సంబంధించి ఓపెన్ స్కూల్‌లలో వయసుతో నిమిత్తం లేకుండా కేవలం వంద రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజుతో అడ్మిషన్ అయ్యే అవకాశం ఉందని, ఈ మేరకు గుర్తించిన వారిని చేర్పించాలన్నారు. ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన 573 మంది విద్యార్థులకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని డివిఈఓను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన పనులకు బిల్లులను వెంటనే అప్లోడ్ చేస్తే నిధులు విడుదల చేస్తామన్నారు. జగనన్నకు చెబుదాం 24 గంటల్లో పరిష్కరించాల్సిన ఆరు సమస్యలు ఉన్నాయని, వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో ఎక్కడ చూసినా పారిశుధ్యం స్పష్టంగా కనిపిస్తోందని, సంబంధిత ఈఓఆర్డీలు, క్లాప్ మిత్ర, పారిశుధ్య సిబ్బంది తగు చర్యలు తీసుకునేలా చూడాలని డిపిఒ, మున్సిపల్ అధికారులకు సూచించారు. ఆరోగ్య సురక్ష సర్వేపై కలెక్టర్ ఆరా తీస్తూ వాలంటీర్, ఏఎన్ఎం సర్వే విడివిడిగా చేపట్టి తీసుకోవాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తలను పరిగణలోకి తీసుకొని ఈనెల 30న హెల్త్ క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం నంద్యాల పట్టణ ఫ్యాప్టో నాయకులు జిపిఎస్ విధానాన్ని మంత్రిమండలిలో ఏకపక్షంగా ఆమోదించారని, దాన్ని రద్దు చేసి జిపిఎస్ వల్ల ఉద్యోగులకు కలిగే నష్టాలను నివారించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. అంతకుముందు ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ట్రావెల్ ఫర్ లైఫ్ ప్రతిజ్ఞ జిల్లా అధికారులతో చేయించారు. అనంతరం ఈ నెల 30వ తేదీ బనగానపల్లెలో నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ జాబ్ మేళా పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, అన్ని శాఖల జిల్లాధికారులు పాల్గొన్నారు.

నిర్బంధాలు.. అణిచివేతలు..

- ఎక్కడికక్కడ అంగన్‌వాడీలు, నాయకుల అరెస్టు
- రాత్రంతా పోలీస్ స్టేషన్‌లోనే.. ఉదయం విడుదల
- నిర్బంధాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ధర్నా, ర్యాలీలు
- సంఘీభావం తెలిపిన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్‌వాడీలు వెళ్లకుండా పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించారు. నంద్యాల పట్టణంలో అంగన్వాడీ కార్యకర్తలను, ఆయాలను అరెస్టు చేసి రాత్రంతా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. సోమవారం ఉదయం వారిని విడిచిపెట్టారు. పాణ్యంలో సిఐటియు నాయకులు భాస్కర్‌ను ఉదయం నుండి రాత్రి వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. అంగన్వాడీలు చలో విజయవాడకు వెళ్లకుండా పోలీసులు అడుగడుగునా ఆటంకం సృష్టిస్తూ అరెస్టులు చేశారు. ఇందుకు నిరసనగా సోమవారం నంద్యాల కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపి పాల్గొన్నారు. ప్రభుత్వం చర్యలను, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అడిగేందుకు విజయవాడకు వెళ్తున్న వారిని అడ్డుకోవడం సరైంది కాదన్నారు. ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాప్‌ల పేరుతో అంగన్వాడీలపై పని భారం పెంచడం మానుకోవాలని, వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చెయ్యాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ ధర్నా చౌక్‌లో శాంతియుతంగా ఆందోళన చేసేందుకు అనుమతినిచ్చి వెళ్లకుండా అరెస్టు చేసి నిర్బంధించడం ప్రభుత్వ కుటిల నియంత పాలనకు అద్దం పడుతోందన్నారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కె.మహమ్మద్ గౌస్, కోశాధికారి వెంకట లింగం, పాణ్యం మండల కార్యదర్శి భాస్కర్‌లు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అతి తక్కువ గౌరవ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర **మిగతా 6వ పేజీలో...**

అంగన్‌వాడీలను నంద్యాల త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన తీరును ఖండిస్తున్న సిఐటియు నాయకులు

అంగన్‌వాడీల అరెస్టులను ఖండిస్తూ బేతంచెర్లలో నిరసన చేపడుతున్న నాయకులు

- ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

ప్రజాశక్తి - డోన్

ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కృషితో దశాబ్దాల తర్వాత డోన్ మండలానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విద్యాలయాన్ని డోన్ పట్టణంలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ఈ నెల 20న కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపింది. ఉచితంగా స్థలం, తరగతుల ప్రారంభానికి తాత్కాలిక వసతులు కల్పించేందుకు ముందుకు వచ్చే ప్రతిపాదనలను ఆమోదిస్తూ కేంద్ర ఆర్థిక శాఖలోని ఎక్స్ పెండిచర్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ హేమ జైస్వాల్ పేరు మీద మార్గదర్శకాలు వెలువడ్డాయి. దానిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 8 కేంద్రీయ విద్యాలయాలకు అనుమతి లభించింది. నంద్యాల జిల్లాలో డోన్, అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, చిత్తూరు జిల్లాలో మదనపల్లె మండలం వలసలపల్లె గ్రామంలో, గుంటూరు జిల్లా మాచర్ల మండలం పాలసముద్రంలో, కృష్ణా జిల్లా నందిగామ, గుంటూరు జిల్లా నరసరావు పేట డివిజన్ కేంద్రంగా రొంపిచర్ల, ఏలూరు జిల్లా నూజివీడు ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం విద్యాలయాలను మంజూరు చేసింది.

నిర్మాణానికి నోచలేదు..!

- కదలని మిల్క్ కూలింగ్ యూనిట్ల నిర్మాణాలు
- ప్రారంభం కాని జగనన్న పాల వెల్లువ

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

గ్రామీణ పాడి రైతుల నుంచి పాల సేకరణ పెంచేందుకు, పాడి రైతులను ప్రోత్సహించేందు కు జగనన్న పాల వెల్లువ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల కిందట ఆర్భాటంగా ప్రారంభించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ పథకం ఇంత వరకు ప్రారంభం కాలేదు. భవనాల నిర్మాణాలు ముందుకు సాగలేదు..

జగనన్న పాల వెల్లువ పథకంలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 426 యూనిట్లను నెలకొల్పాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. కర్నూలు జిల్లాలో 202 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు (బీఎం సీయూ), 192 ఆటోమేటిక్ మిల్క్ కూలింగ్ యూనిట్లు (ఏఎంసీయూ) చేపట్టేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా 46 ఆటోమేటిక్ మిల్క్ కూలింగ్ యూనిట్ల నిర్మాణ పనులు ప్రారంభం కాగా ఇందులో కేవలం నాలుగు మాత్రమే పూర్తయ్యాయి.

నంద్యాల జిల్లాలో 224 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లకు గాను మూడు చోట్ల మాత్రమే పనులు ప్రారంభమయ్యాయి. ఒక్కొక్కటి రూ.16.70 లక్షలతో చేపట్టగా నంద్యాల మండలం మిట్నాల, బండి ఆత్మకూరు మండలం పెద్ద దేవళాపురం, గోస్పాడు మండలం కానాల పల్లిలో మాత్రమే పనులు పూర్తయ్యాయి. 426 బీఎంసీయూ, 192 ఏఎంసీయూ భవనాల్లో ఏడు మాత్రమే పూర్తి చేశారు. నిబంధనల ప్రకారం పాడి రైతుల నుంచి సేకరించిన పాలను మూడు గంటల్లో సమగ్ర శీతలీకరణ కేంద్రాలకు తీసుకెళ్లాలి. ఇందుకు గాను బీఎంసీయూ భవనాలు అవసరం. వీటి కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 53 మండలాల్లో రెవెన్యూ శాఖ స్థల సేకరణ చేసింది. భవన నిర్మాణాలు ఆ స్థాయిలో జరగలేదు. పాల నాణ్యత పరీక్షించి వెన్న, కొవ్వు పదార్థాల శాతాన్ని నిర్ధారించేం దుకు ఏఎంసీయూ భవనాలు అవసరం. భవనాల నిర్మాణాలు కానరావడం లేదు. మిల్క్ డెయిరీలను అమూల్ సంస్థకు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాల వారీగా ఒప్పందంలో భాగంగా అమూల్ సంస్థకు అప్పగించి పాల సేకరణ చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. అందులో భాగంగానే పాలవెల్లువ కింద బీఎంసీయూ, ఏఎంసీయూ కేంద్రాల ఏర్పాట్లు జరిగాయి. జిల్లాలో అమూల్ సంస్థతో ఎలాంటి లావాదేవీలు లేవు. దీంతో కేంద్రాల నిర్మాణాల ఊసే లేకుండా పోయిందనే విమర్శలున్నాయి.

శ్రీశైలం నూతన ఇఒగా పెద్దిరాజు బాధ్యతలు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం దేవస్థానం నూతన కార్య నిర్వహణాధికారిగా డి.పెద్దిరాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. పూర్వపు కార్యనిర్వహణాధికారి లవన్న వద్ద నుండి సాంప్రదాయబద్ధంగా నూతన ఇఒ బాధ్యతలు స్వీకరించారు. నూతన ఇఒ ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం పరిపాలన భవనంలోని ఇఒ కార్యాలయంలో బాధ్యతలను వేద పండితుల ఆశీర్వచనాల మధ్య పెద్దిరాజు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ గతంలో తాను ద్వారకా తిరుమల, శ్రీకాళహస్తి దేవస్థానాలలో కార్యనిర్వహణ అధికారిగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. శ్రీశైలం దేవస్థాన ధర్మకర్తల మండలి ట్రస్టు సహకారంతో, దేవస్థానం సిబ్బంది ప్రోత్సాహంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

పూర్వపు ఇఒకు ఘనంగా వీడ్కోలు..

శ్రీశైల దేవస్థానం పూర్వపు కార్యనిర్వాహణాధికారి లవన్నకు ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఘనంగా సత్కరించారు. దేవస్థానం సిబ్బందితో కలిసి నూతన ఇఒ పెద్దిరాజు లవన్నకు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా లవన్న మాట్లాడుతూ దేవస్థానం సిబ్బంది, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సహకారంతో దేవస్థానం అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు.

ఇఒగా బాధ్యతలు చేపడుతున్న పెద్దిరాజు

సచివాలయం అధికారి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పేదల భూమలకు పట్టాలివ్వాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

- సింగవరం సచివాలయం ఎదుట పేద రైతులు ధర్నా

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు మండలం సింగవరం గ్రామంలో ప్రభుత్వ భూములను 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సింగవరం గ్రామ సచివాలయం ఎదుట సిపిఎం, వ్యకాసం ఆధ్వర్యంలో పేద రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్ మాట్లాడారు. 20 సంవత్సరాలుగా పేదలు చెట్లు, గుట్టలు చదను చేసి వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. పేదలు సాగు భూములకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. సాగులో ఉన్న పేదలకు ఆన్‌లైన్ ఎక్కించకుండా ఇక్కడ ప్రభుత్వ భూములు లేవని వీఆర్వోలు, ఆర్ఐలు, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది తప్పుడు నివేదికలు జిల్లా అధికారులకు పంపించడం దుర్మార్గమైన చర్య అన్నారు. పేద ప్రజల అనుభవంలో ఉన్న భూములకు మండల రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వకుండా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ, పేదలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. సింగవరం భూములకు అనుభవందారులకు ఆన్లైన్ పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్, సుబ్బరాయుడు, సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, సీనియర్ నాయకులు రామచంద్రుడు, నాయకులు రాజు, సుబ్బరాయుడు, కార్యకర్తలు, పేదలు పాల్గొన్నారు.

28న నంద్యాలలో కవి సమ్మేళనం

ప్రజాశక్తి - నంద్యాల : మహాకవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న నంద్యాలలోనిసాయిబాబా నగర్ ఆర్చి ఎదురుగా గల భగత్ సింగ్ జన చైతన్య విజ్ఞాన గ్రంథాలయంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అరసం జిల్లా అధ్యక్షులు ముర్తుజా సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రేమ కవితలు అనుమతించబోరని, అభ్యుదయ రచనలు మాత్రమే వేదికపై వినిపించాలని పేర్కొన్నారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న ప్రతి కవికి ఒక పుస్తకం బహుమానంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

రైతులను, కూలీలను ఆదుకోవాలి

- కరువు మండలాలుగా ప్రకటించాలి
- ఎపి రైతు, వ్యకాసం నేతలు డిమాండ్
- తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా

ప్రజాశక్తి - విలేకరులు

సకాలంలో సరైన వర్షాలు లేక పంటలన్నీ దెబ్బతిని నష్టపోయిన రైతులను, వ్యవసాయ పనులు లేక జీవనం భారంగా మారిన కూలీలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని కొత్తపల్లి, బేతంచెర్ల ఆత్మకూరు, నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, మిడుతూరు, పగిడ్యాల తదితర మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆయా మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను తహశీల్దార్లకు అందజేశారు.

కొత్తపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

కొత్తపల్లి: కొత్తపల్లిని కరువు మండలంగా ప్రకటించి రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో సకాలంలో సరైన వర్షాలు లేక పంటలన్నీ దెబ్బతిన్నా యన్నారు. చెడగొట్టిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు ఈ క్రాప్ కూడా నమోదు చేయలేదని, మండలంలో కరువు పరిస్థితులు ఏర్పడి రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, వ్యవసాయ కూలీలకు అదనంగా వంద రోజులు ఉపాధి పనులు కల్పించాలని ప్రతి పేద కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆదుకోని, నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని కోరారు. పార్లమెంటులో అన్ని పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని 660 జీవోను రద్దుచేసి పంటల బీమాను ప్రభుత్వమే అమలు చేయాలని, శ్రీశైలం బ్యాక్ వాటర్ పై ఎత్తిపోతల పథకాలను నిర్మించి కొత్తపల్లి మండలంలోని మెట్ట భూములకు సాగునీరు అందించాలని, లిఫ్టుల ద్వారా మండలంలోని చెరువులను నింపాలని **మిగతా 6వ పేజీలో...**

చట్టాలు సక్రమంగా అమలు చేయాలి

- దళిత రక్షణ యాత్రలో కెవిపిఎస్, వ్యకాసం నేతలు

ప్రజాశక్తి - నంద్యాల

రాజ్యాంగం ప్రకారం దళితులకు ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు కె.రంగమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలో బైటి పేట దళిత కాలనీలో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత రక్షణ యాత్ర జీపు జాతాను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి లేని ప్రతి పేదలకు రెండు ఎకరాల భూమిని పంచాలన్నారు. సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ కేసును నిర్వీర్యం కాకుండా సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌లో ఉన్న 26 రకాల పథకాలు అమలు చేయాలని, దళితులకు కరెంటు 200 ఉచిత యూనిట్లు నుండి 300 వరకు అందించాలన్నారు. ఈ నెల 29న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కరపత్రాల పంపిణీ ద్వారా ప్రజలను చైతన్యం చేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా జీపు జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డేవిడ్, సుబ్బయ్య, సుబ్బరాయుడు, కెవిపిఎస్ జిల్లా నాయకులు జయమ్మ, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నందికొట్కూరు టౌన్ : రాష్ట్రంలో దళితులకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యా యని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నాగేశ్వరావు, ఎం సుధాకర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు కె.రంగమ్మ విమర్శించారు. దళిత రక్షణ యాత్ర జీపుజాతా సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో వ్యకాసం జిల్లా నాయకులు పి.పకీర్ సాహెబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు ... కల్పించాలని, స్మశాన కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు సెంట్లు స్థలం, 2 ఎకరాల భూమి కేటాయించాలన్నారు. గృహ నిర్మాణానికి రుణాలు రూ 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా నాయకులు ఎం.కర్ణ, సుబ్బయ్య, కెవిపిఎస్ నాయకురాలు ఆర్.జయ, సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ, మహిళా సంఘం నాయకురాలు సోడా బిబి, వెంకటేశ్వర్లు, సీతారాం, పకీరయ్య, రాజు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

జీపు జాతా సందర్భంగా మాట్లాడుతున్న నాయకులు సుధాకర్

30న ప్రథమ నందీశ్వర దేవస్థానం ఖాళీ స్థలం లీజుకు బహిరంగ వేలం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాలలోని ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమి సర్వే 453లో 8 ఎకరాల 71 సెంట్ల స్థలం లీజుకు ఈ నెల 30వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు దేవస్థానం ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయేతర వినియోగం (ఎగ్జిబిషన్)కు ఒక్క సంవత్సరం లీజుకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధిపై సిఎం జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

సిఎం జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే గంగుల నాని విజయవాడలోని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న, జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే సిఎంకు వివరించారు. రాబోయే రోజుల్లో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయ సింహా రెడ్డి ఉన్నారు.

27న బనగానపల్లెలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి - బనగానపల్లె : ఈనెల 27న పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివరామయ్య సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు

పేదల భూములను చూపించాలి : వ్యకాసం

ప్రజాశక్తి - మిడుతూరు

దళిత, పేదలకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు భూములను చూపిం చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు వ్యకాసం మండల అధ్యక్షుడు టి ఓబులేసు అధ్యక్షతన సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ మిడుతూరు గ్రామంలో 1996లో దళితులు, బీసీలకు 46 కుటుంబాలకు అలగనూరు పొలిమేరలో పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని వాటిపై బ్యాంకులో పంట రుణాలు, సబ్సిడీ విత్తనాలు పొందడం జరిగిందని పట్టాలు ఇచ్చిన పేదలకు భూములు చూపాలని వచ్చిన ప్రతి అధికారికి ఎమ్మార్వో, ఆర్డిఓ, కలెక్టర్‌కు వినతి పత్రాలు సమర్పిస్తున్న భూములు చూపకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు భూములు చూపకుండా కాలయాపన చేస్తే ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మద్దిలేటి, రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్, కెవిపిఎస్ లింగస్వామి, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

చెంచుల గృహాలకు మరమ్మతులు చేయండి

వినతిని అందజేస్తున్న చెంచు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం మండలం సుండిపెంట రాజీవ్ గాంధీ కాలనీలోని భ్రమ రాంబ చెంచు కాలనీలో పూర్తిగా శిథిలమైన గృహాలకు వెంటనే మరమ్మ తులు చేయాలని ఐటిడిఏ పిఒ బి. రవీంద్రారెడ్డికి స్పందన కార్యక్రమంలో భాగంగా కొమరం భీమ్ చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆశీర్వాదము, చెంచులు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూ అడపా దడపా వర్షాలు కురుస్తున్న పుడు ఇళ్లలోకి నీరు చేరి దోమలతో అనారోగ్యం బారిన పడుతున్నార న్నారు. కొత్త ఇళ్ల నిర్మాణమైన చేపట్టాలని కోరారు. ఐటీడీఏ పీఓ స్పంది స్తూ ఇళ్ల మరమ్మతులు ప్రస్తుతానికి చేయిస్తామని హామీ ఇచ్చారు. వినతిని అందజేసిన వారిలో కుడుముల వీరయ్య, వెంకటమ్మ, నాగన్న, లక్ష్మి, మల్లేశ్వరి, వీరమ్మ, బయమ్మ,పోతమ్మ పలువురు ఉన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆత్మకూర్

విజయవాడలో ఈనెల 29వ తేదీన జరిగే సామాజిక న్యాయంకై మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, స్వాములు, కెవిపిఎస్ నాయకులు భాస్కర్, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనం నందు సామాజిక న్యాయంకై మహాధర్నా పోస్టర్‌ను ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగారిచే 41 సి ర్ పి సి రద్దు చేయాలన్నారు. దళిత, గిరిజనులకు 200ల యూనిట్లు ఉచిత విద్యుత్‌ను 300యూనిట్లకు పెంచాలన్నారు. రంగారావు భూ కమిటీ సిఫారసులు అమలు, అసైన్డ్ చట్ట సవరణ ఉపసంహరణ, మిగులు భూములు ప్రజలకు పంచాలన్నారు. డప్పు, చర్మ కళాకారులకు పింఛన్ రూ.5వేలకు పెంచాలన్నారు. స్మశానంలో పనిచేస్తున్న కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సంజీవరాయుడు, ప్రజా సంఘాల నాయకులు అక్కిరాజు, శ్రీను,

విద్యుత్ భారాలు తగ్గించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రంలో విద్యుత్ భారాలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్‌లో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పట్టణ నాయకులు ఎన్.స్వాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టి. రమేష్ కుమార్ మాట్లాడారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు మోపడంతో అప్పుడు వామపక్ష పార్టీలు, ప్రతిపక్షాలు నిర్వహించిన ప్రజా ఉద్యమాల్లో ముగ్గురు అమరులయ్యారని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కరెంటు చార్జీలు పెంచాలంటే భయపడేవని అన్నారు. ప్రస్తుత సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై పది వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారాలు మోపిందన్నారు. వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా పాటిస్తుందని, అందుకే విద్యుత్ భారాలు ప్రజలపైన భారీగా మోపిందన్నారు. రైతులకు పగలు పూటనే ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పి ఈ రోజు రైతుల పైన కూడా పెనుభారం మోపి మోటర్లకు మీటర్లు బిగిస్తామంటున్నారని తెలిపారు. అలాగే ట్రూ అప్, సర్దుబాటు చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయలు భారం మోపుతున్నారని, గతంలో వాడుకున్న కరెంటుకు తదుపరి భారం వేసే విధానాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజల నడ్డి విరచాలని చూస్తున్నారని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలని చూస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు, వృత్తిదారులకు, ఎక్కడ నివసిస్తున్నా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించాల్సి ఉన్నా అమలు చేయడం లేదన్నారు. 200 యూనిట్లలోపు వినియోగించే పేదలందరికీ ఉచిత విద్యుత్‌ను అందించాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, పట్టణ నాయకులు ఎం.రజాక్, డి.రామ్‌నాయక్, ఏ.సురేంద్ర, షేక్ ఇస్మాయిల్, జి.నాగేశ్వరరావు, సద్దాం హుస్సేన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ఆత్మకూరు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

నిర్బంధాలు.. అణిచివేతలు..

(5వ పేజీ తరువాయి...) ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి, కొండమ్మ, సారమ్మ, అరుణలు మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందన్నారు. సెంటర్ల నిర్వహణ బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నట్లు తెలిపారు. తెలంగాణా కంటే రూ.1000 ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన సిఎం హామీ నెరవేర్చ లేదని, పైగా వివిధ రకాల యాప్‌లతో ఇబ్బందులు పెడుతూ మానసిక వత్తిళ్లకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇచ్చిన హామీలను సిఎం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ శారదకు వినతిపత్రం సమర్పించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని పీడీ హామీనిచ్చారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు సుబ్బరత్నాలు, లలిత, ఎలిజబెత్తు, ప్రసన్న, లక్ష్మి ఆశీర్వాదం, కార్యకర్తలు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ఆత్మకూరు :** తమ సమస్యలు పరిష్కరించాలని విజయవాడ ధర్నాకు వెళ్తున అంగన్వాడీలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికం అని సిఐటియు జిల్లా నాయకురాలు నాగమణి, ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ప్రమీలమ్మ, సిఐటియు నాయకులు రణధీర్, నరసింహ నాయక్, మాబాషాలు అన్నారు. ఈ మేరకు పట్టణంలో సుదర్శన వర్మ భవనం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వ హించారు. అనంతరం ధర్నా చేసి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. **పాములపాడు:** అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ అక్రమ నిర్బంధాలను నిరసిస్తూ రైతు సంఘం నాయకులు సామన్న, వెంకటేశ్వరరావు, అంగన వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు శ్రీలతల ఆధ్వర్యంలో పాముల పాడు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ రత్న రాధికకు వినతిపత్రాన్ని అందజేశారు. అంగన్వాడీ టీచర్స్ హేమలత, మునెమ్మ, సువర్ణ, సుజాత, ఉమామహేశ్వరమ్మ, సరోజ,వరలక్ష్మి ,సౌజన్య, జ్యోతి పద్మావతి, చెన్నమ్మ ,తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి:** అరెస్టు చేసిన అంగన్వాడీలను వెంటనే విడుదల చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు నాగమణి, శ్రీదేవి డిమాండ్ చేశారు. ఈమేరకు కొత్తపల్లిలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. **నందికొట్కూరు టౌన్ :** సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి పకీరు సాహెబ్‌ల ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు పి. సువర్ణమ్మ అధ్యక్షతన అంగన్‌వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి పొట్టి శ్రీరాములు కూడలి నందు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. **బేతంచెర్ల :** అంగన్వాడీలను అక్రమ అరెస్టులతో నిర్బంధిస్తే ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, జిల్లా నాయకులు వైబి వెంకటేశ్వర్లు అన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలని తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీలను వెళ్లకుండా ఎక్కడికక్కడ రెండు రోజుల నుండి వారి ఇల్లు దగ్గర అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన తీరును నిరసిస్తూ రాస్తారోకో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మద్దిలేటి స్వామి, స్వామి నాయుడు, మధు, లక్ష్మి హేమలత తదితరులు పాల్గొన్నారు.

బుడగజంగాలకు కేటాయించిన స్థలాలు వారికే

ప్రజాశక్తి - పగిడ్యాల

1982లో అప్పటి ప్రభుత్వం బేడ బుడగ జంగాలకు కేటాయించిన ఇండ్ల స్థలాలను బేడ బుడగ జంగాలకే మంజూరు చేయాలని బుడగ జంగాల నాయకులు చంద్రమోహన్ ఉశేనాలం, జమ్మన్న, ఎల్లప్ప అన్నారు. మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో బేడ బుడగ జంగాలకు కేటాయిం చిన స్థలాలు బుడగజంగాలకే మంజూరు చేయాలని సోమవారం తహశీల్దార్ భారతికి వారు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సర్వే నంబర్ 417/2 3.55 ఎకరాలలో 1982 అప్పటి ప్రభుత్వం బేడ బుడగ జంగాలకు ఒక్కొక్కరికి మూడు సెంట చొప్పున 79 మందికి స్థలాల పట్టాలు మంజూరు చేశారని వారు అన్నారు. మంజూరు చేసిన అనంతరం సరైన వసతులు లేక ఆర్థిక పరిస్థితుల్లో అప్పట్లో బేడా బుడగజంగాలు ఇండ్ల నిర్మాణం చేపట్టలేకపోయారన్నారు. స్థలాల్లో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తూ గాలి వానలకు గుడిసెలు కొట్టకపోతున్న అక్కడే నివసిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు గ్రామంలోని నాయకులు గుడిసెలను జెసిబితో కూల్చిశారన్నారు. స్థలల కోసం హైకోర్టును ఆశ్రయించి స్టే తీసుకొచ్చామన్నారు. అయితే మరల నాయకులు హైకోర్టు నుంచి మిత్రుడా చేసుకున్నట్లు మా సంతకాల ను ఫోర్జరీ చేసి మమ్మల్ని మోసం చేశారని అసహనం వ్యక్తం చేశారు. గ్రామంలోని నాయకులు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇది అన్యాయమని వారిని ప్రశ్నిస్తే మమ్ములను బెదిరించి మాపై దాడులు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంతకాలను ఫోర్జరీ చేశారని తెలుసుకుని మరల హైకో ర్టులో పిటిషన్ వేశామన్నారు. గత ప్రభుత్వం బేడ బుడగజంగాలకు కేటా యించిన ఇండ్ల స్థలాలను వారికే కేటాయించాలని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో బుడగ జంగాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

తహశీల్దార్ భారతి కి వినతి పత్రం సమర్పిస్తున్న బుడగజంగాలులు

పెద్దవాగులో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని జిసి పాలెం గ్రామం సమీపంలో ప్రవేశిస్తున్న పెద్దవాగులో గత రెండు రోజుల క్రితం వ్యక్తి మృతదేహం సోమవారం లభించింది. న భారీ వర్షాలకు నల్లమల అడవుల నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో ఆదివారం డిసిపల్లి గ్రామానికి చెందిన మేదరి నర్సప్ప (42) వ్యక్తి గల్లంతైన విషయం పాఠకులకు విధితమే. విఆర్వో ఈశ్వర్ ఆధ్వ ర్యంలో ఎన్‌డిఆర్ఎఫ్ దళాల చేత గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం మృతదేహం లభ్యమైనట్లు వీఆర్వో ఈశ్వర్ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు.

నంద్యాల నుండి అరుణాచలంకు స్పెషల్ బస్సు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల డిపో నుండి ప్రతి పౌర్ణమికి అరుణా చలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ గంగాధర్ రావు సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఈ నెల 28వ తేది పౌర్ణమి సంద ర్భంగా ఉదయం 6 గంట లకు బస్సు సౌకర్యం కల్పిం చినట్లు పేర్కొ న్నారు. ఈ బస్సు వెళ్ళేటపుడు కాణిపా కం దర్శనం తర్వాత అరుణాచలం రాత్రికి చేరుకుం టుందని తెలిపారు. అక్కడ గిరి ప్రదక్షిణ, దర్శనం అయిన తర్వాత మరు సటి రోజు సాయంత్రం బయ లుదేరి వేలూరులోని స్వర్ణ దేవాలయం దర్శించుకుని నంద్యాలకు బయలు దేరుతుందని పేర్కొన్నారు. ఈ యాత్రకు రాను పోను టికెట్ ఛార్జీ రూ.1750 అవు తుందని తెలిపారు. ఈ స్పెషల్ బస్సుకు రిజర్వేషన్ బస్ స్టేషన్‌లో టికెట్ తీసుకోవ చ్చని, apsrtconline.in అన్‌లైన్‌లోనూ బుక్ చేసుకోవచ్చని వెల్లడించారు. వివరాలకు అసిస్టెంట్ మేనేజరు 738287 0767, బస్ స్టేషన్ మేనేజరు 7382864818, 7382870 501 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ప్రజాశక్తి - పాములపాడు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

గ్రామాల అభివృద్ధి చేయమని పాములపాడు సర్పంచ్ మేకల భాగ్యమ్మ, వేంపేంట సింగిల్ విండో చైర్మన్ మచ్చ.వెంకటస్వామిలు అన్నారు. సోమవారం పాములపాడు గ్రామంలోని రామా లయం వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిధుల్లో భాగంగా సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ మేకల భాగ్యమ్మ, వేంపేంట సింగిల్ విండో చైర్మన్ మచ్చ వెంకటస్వామిలు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని రైతులకు సైతం రైతు భరోసా వివిధ రకాల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి అందుతున్నాయని అన్నారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, జెసిఎస్ కన్వీనర్ టి నాగరాజు, మాజీ ఎంపిటిసి చౌడయ్య, వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

షటిల్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మెమొంటోలను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-డోన్

మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ బహుతులను సోమవారం అందజేశారు. విన్నర్స్ సుమన్, వంటలకృష్ణ,శివ నాగిరెడ్డి, జహీర్, మోహన్, పరశురాంలకు, అలాగే రన్నర్స్‌గా గెలుపొ ందిన యశ్వంత్,సురేంద్ర,ఫోటో స్టూడియో మదన్, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, హసన్, నాయక్‌లకు డోన్ మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా మెమొం టోలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మెన్ మాట్లాడుతూ మంత్రి బుగ్గన రాజేం ద్రనాథ్ రెడ్డి రూ.2.5 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియంలోనే క్రీడాకారులు కృతజ్ఞతగా షటిల్ టోర్న మెంట్ నిర్వహించడం ఆనందానిచ్చిందని అన్నారు. డోన్ ప్రజల ఆరోగ్యం కోసం అనేక పార్కులు మంత్రి బుగ్గన నిర్మించారని అన్నారు. డోన్ నియోజ కవర్గం అభివృద్ధి చేయడంలో మంత్రి ముందుంటారని తెలియజేశారు.

మాట్లాడుతున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత : ఎంపిపి

ప్రజాశక్తి - బేతంచెర్ల

రాష్ట్రంలో ప్రజా సంక్షేమంతో పాటు ఆరోగ్యానికీ వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఎంపీడీవో వెంగ న్న అన్నారు. సోమవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఈఓఆర్డి వెంకట రంగనాయక ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి, ఎంపీడీవో వెంగన్న మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబంలో వైద్య సేవలు అందే విధంగా సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీటీసీ మునేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కుంచే తిరుమలేశ్వర్ రెడ్డి, అమల, లక్ష్మీ, కమల, తిప్పమ్మ ఏఎన్ఎంలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి - పాములపాడు

చిత్తూరు జిల్లా పెనమలూరు మండలం వేణుగోపాల్ పురం గ్రామంలో వడ్డెర సామాజిక వర్గానికి చెందిన ఇంటర్ విద్యార్థిని భవ్యశ్రీ ని దారుణంగా హత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఒర్సు.రామసుబ్బయ్య డిమాండ్ చేశారు. సోమవారం పాములపా డులో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న భవ్యశ్రీని కిడ్నాప్ చేసి తీసుకెళ్లి గుర్తుపట్టలేని స్థితిలో గుండు చేసేసి, కిరాతకంగా హత్య చేసి బావిలో పడివేశారని పేర్కొన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని తెలిపారు.

మహారాజశ్రీ డోన్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.P.No.25/2023
M.శివశేఖర్. ...అర్జీదారు
(ఎదురు) -Vs-
టి.భాస్కర్ నాయుడు అండ్ వగైరా. ...రెస్పాండెంట్లు
జనరల్ నోటీసు
నంద్యాల జిల్లా డోన్ పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నంబరు ఐపిలో అర్జీదారు అయిన యం.శివశేఖర్ తండ్రి వెంకటన్న ఇంటి నెం.24/138/1/1 కొండపేట డోన్ టౌన్ అను నతడు తనను దివాళాదరుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో దివాళా అర్జీదాఖలు చేసినాడు. ఇందులో ఎవరికైన ఆక్షేపణ ఉన్నా 28-09-2023 తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజర్రై తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమున విచారించి తీర్మానించబడును.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 28-09-2023
యన్.నరసింహుడు,
అర్జీదారుపరము అడ్వకేట్,
డోన్,
నంద్యాల జిల్లా.

మహారాజశ్రీ గౌరవనీయులైన డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
AS No: 02/2023 IN OS No: 435/2019
సి.మల్లికార్జున, తండ్రి : పి. చిన్న నాగన్న.
...అప్పలెంటు
Vs
ఆర్ 1) కే.రవికుమార్, తండ్రి: కే.లక్ష్మన్న,
ఆర్ 2) ఎర్రజన్ని నాగరాజు, తండ్రి హనుమప్ప,
ఆర్ 3) మారతోటే మహేష్,
తండ్రి: మారతోటి సోమన్న,
ఆర్ 4) జమ్ముల రవికుమార్, తండ్రి జమ్ముల సుంకన్న
ఆర్ 5) జమ్ముల చరిత భర్త: చాకలి రవికుమార్.
...రెస్పాండెంట్స్
3 వ రెస్పాండెంట్ కు నోటీసులు
ఆర్ 3) మారతోటి మహేష్, తండ్రి: ఎం సోమన్న, ఇంటి నెంబరు 8-63, కొత్తపేట, డోన్ పట్టణము, నంద్యాల జిల్లా.
పై అప్పలెంటు, పై కోర్టు నందు రెస్పాండెంట్లు నెంబర్ 1,2,4,5 మరియు ఆర్-3 మరియు మీ పైన గౌరవ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డోన్ కోర్టులో OS No: 435/2019 దావాలో 28-09-2022వ తేదిన ఇచ్చిన తీర్పుపై అప్పలెంటు పై కోర్టులో అప్పీలు దావాను దాఖలు చేసియున్నారు. పైన కనబరిచిన కేసులో రెస్పాండెంట్ నెంబర్ 3 మీకు పలుమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనందువల్ల ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ అప్పీలు పైన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 2023 సంవత్సరం అక్టోబర్ నెల 4వ తేదీ పగలు 10.30 గంటలకు పై కోర్టులో మీరు కానీ మీ తరపు న్యాయవాది గాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపగలరు. లేనియెడల సదరు అప్పీలు మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 04-10-2023
పి.శివరామకృష్ణ,
టీ.ఈ రాఘవేంద్ర గౌడ్,
అడ్వకేట్స్, డోన్,
నంద్యాల జిల్లా.

రైతులను, కూలీలను ఆదుకోవాలి

ఆత్మకూరు : వినతి పత్రం ఇస్తున్న నాయకులు

5వ పేజీ తరువాయి... భూముల ఆన్లైన్ సమస్యలను పరిష్కరించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్‌కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్ సంజీవ రాయుడు, జి దాసు, జ్ఞాన సూర్యుడు, దినేష్, వెంకటేశ్వర్లు, చిన్న చిన్నయ్య, పాపన్న తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల:** బేతంచెర్లను కరువు మండలంగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని కోరారు. మండల రైతు సంఘం అధ్యక్షులు సీతామాపురం జి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన రైతులతో కలిసి మండల తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రంను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో ఉన్న గూటుపల్లె చెరువుగోర్లగుట్ట చెరువు నాగమళ్ళకుంట, ముసలాయి చెరువు, ముద్ద వరం దాసి చెరువు, మర్రికుంట, ఇతర గ్రామాల కుంటలలో వర్షాలు పడనందువల్ల చుక్క నీరు నిల్వలేదన్నారు. హంద్రీ నీవా సుజల స్రవంతి నీటి కాలువ ద్వారా, ఎత్తిపోతలతో మండలం లోని గూటుపల్లె చెరువుకు, కుంటలకు నీటితో నింపాలని కోరారు. అనంతరం సర్వోత్తమ రెడ్డి, నారాయణ,ఎం. గోవిందు, కిట్టు, షాషా, మద్దయ్య, మోహన్, రాజు తదితర రైతులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఏపీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు మాబాష, కార్యదర్శి వీరన్న,కార్యదర్శి ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, వాకిటి పేట కౌలు రైతు సంఘం అధ్యక్షులు ఆశ్రఫ్ అలీ మాట్లాడారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ఉమారాణికి ఇచ్చారు. రైతు సంఘం నాయకులు పాలశివుడు, జి నాగేశ్వరావు, అంబయ్య, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్:** వర్షాభావం పరిస్థితుల వల్ల నష్టపోయిన అన్ని పంటలకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా నాయకులు బెస్త రాజు, వ్యాకాసం జిల్లా నాయకులు సాహెబ్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో తాసిల్దార్ రాజశేఖర్ బాబు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి టీ గోపాలకృష్ణ, నాగన్న, మహిళా సంఘం నాయకురాలు సోడా బిబి, సాయిదాబి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, పకీరయ్య నరసింహ, రైతు సంఘం నాయకులు మధు నాయుడు, సీతారాముడు నాగ లచ్చమ్మ, లక్ష్మీదేవి రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లాలో..** మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం మండల అధ్యక్షులు ఏసన్న అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం తాసిల్దార్ పుల్లయ్య యాదవ్‌కి వినత పత్రం ఇచ్చారు. **పాములపాడు :** పాములపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఖరీఫ్ సీజన్ పంట నష్టపరిహారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బి రామేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. అనంతరం తాసిల్దార్ రత్న రాధికకు వినతిపత్రం అందజేశారు. మాల మహానాడు జిల్లా నాయకులు అంకన్న, రైతు సంఘం నాయకులు బాల యేసు,ఆంజనేయులు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు:** మిడుతూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ మిడుతూరు మండలంలో వర్షాభావ పరిస్థితుల మూలంగా పంటలు దెబ్బతిన్నాయని రైతులను ఆదుకునేందుకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని, బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవోకు, డిప్యూటీ తాసిలార్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వి రామకృష్ణ, రైతు సంఘం కార్యదర్శి బి మదిలేటి, రమణయ్య, శివరాముడు, శేఖరు, రామకృష్ణ, వెంకటస్వామి, షేక్షావలి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు టి ఓబులేసు, కెవిపిఎస్ నాయకులు లింగస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్ తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** రైతు సంఘం నాయకులు ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరమ్మ మాట్లాడారు. తక్షణమే రైతు సమస్యలను పరిష్క రించకపోతే ఆందోళనలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేస్తున్న భూమా బ్రహ్మానంద రెడ్డి

వైసిపి పాలనకు చరమగీతం పాడాలి

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నంద్యాల తహసిల్దార్ కార్యాలయం ఎదుట జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 13వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఆర్యవైశ్య సంఘ నాయకులు, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం వారికి మాజీ ఎమ్మెల్యే నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో వాణిజ్య విభాగం పార్లమెంట్ జనరల్ సెక్రటరీ మారం వినయ్, అశోక్, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** రాష్ట్యంలో రాక్షస పాలన నడుస్తు ందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమ ణి బీసీ ఇందిరా పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో బిసి ఇందిరా ఆధ్వర్యంలో మహిళలు నిరాహార దీక్ష చేశారు. దీక్షకు ఎంతో మంది మహిళలు, నాయకులు సంఘీభావం తెలిపారు. పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్ సతీమణి ఫరీదా బేగం, లక్ష్మీనారాయణమ్మ, శివమ్మతో పాటు మరికొందరు మహిళలు బిసి ఇందిరాకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. **పాణ్యం :** టిడిపి నాయకులు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ సోమవారం పాణ్యంలోని టిడిపి కార్యాలయం ఆవరణలో 13వ రోజు టిడిపి బెస్త సాధికార కమిటీ ఆధ్వర్యం లో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం పాణ్యం చెరువులో జలదీక్ష చేపట్టారు. బెస్త సాధికార కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పా సుధాకర్, ఎంపిటిసి రంగ రమేష్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గగ్గెర అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పిజి వెంకటేష్, మాజీ ఎంపిటిసి బెస్త బాలచంద్రుడు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రామ చంద్రుడు, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.